ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ | సంపుటి: 19 సంచిక : 68 | సోమవారం 10, నవంబర్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1
Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com

# 2034 వరకు మాదే అధికారం



## వైఎస్సార్, బాబు వల్లే హైదారాబాద్ అభివృద్ధి
## డేటా సెంటర్లలో గ్లోబల్‌హబ్‌గా మారిన నగరం
## కేటీ రామారావు జీవితంలో ముఖ్యమంత్రి కాలేరు
## కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తున్నాం
## పెట్టుబడులు మొత్తం గుజరాత్‌కే వెళ్తున్నాయి
## బీజేపీ నేతలు, మంత్రులు, ఎంపీలు ఏం చేస్తున్నట్టు?
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

**తెలంగాణ బ్యూరో, (ప్రజాస్వరం):**

రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఐటీ, ఫార్మా రంగాలను వారు ఎంతో ప్రోత్సహించారని చెప్పారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ''జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారింది. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి పునాది వేసిన ఐటీ రంగం నగర అభివృద్ధికి కీలకంగా మారింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయి. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయి. గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు నగరంలో ఏర్పాటయ్యాయి. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం ఇక్కడికే వచ్చాయి. ప్రపంచాన్నే శాసించే సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయి. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే అందుకు గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలే కారణం. అభివృద్ధి మాత్రమే కాదు.. సంక్షేమంలోనూ వారు ..మిగతా 2లో

# హెచ్‌సీఏలో అవినీతి జరుగుతోంది

**ప్రతిభావంతులకు అవకాశాలు రావడం లేదు**
**కొందరు అధికారులు లంచాలు తీసుకుంటున్నారు**
**డబ్బు ఇచ్చేవారినే ఎంపిక చేస్తున్నారు**
**సెలక్షన్ కమిటీపై అనేక ఆరోపణలున్నాయి**
**కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**

02






# అధికారం ఎవరికీ శాశ్వతం కాదు

## శాశ్వతం అనుకున్న వాళ్లనే ప్రజలు ఇంట్లో కూర్చొబెట్టారు

**పాలిటిక్స్ పక్కా చేస్తా ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా**
**కానీ దానికి ఇంకా సమయం ఉంది. ఇప్పుడు ప్రజల సమస్యలపైనే పోరాటం చేస్తా**
**లాస్ట్ ఇయర్ మాత్రమే రాజకీయాలు చేయాలి. మిగతా నాలుగేళ్లు అభివృద్ధి జరగాలి**
**పాలక పక్షం, ప్రతిపక్షం పనిచేయటం లేదు. ప్రభుత్వాన్ని అడిగే పని జాగృతి చేస్తోంది**
**కేసీఆర్ గారు తండ్రిగా పిలిస్తే వెళ్తాను. రాజకీయంగా వెళ్లే పరిస్థితి ఇక లేదు**
**బీఆర్ఎస్ లో నన్ను ప్రోటోకాల్ పేరుతో నిజామాబాద్ కే కట్టడి చేశారు**
**టీచర్ ను ట్రాన్స్ ఫర్ చేసుకునే పరిస్థితి లేకుండే. ఇంక అవినీతి ఎక్కడ చేస్తాను?**
**జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**తెలంగాణ బ్యూరో, (ప్రజాస్వరం):**

శాశ్వతం అనుకున్న వాళ్లనే ప్రజలు ఇంట్లో కూర్చొబెట్టారు. పక్కా పాలిటిక్స్ చేస్తా... ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో నిరూపిస్తా.. అయితే దానికి ఇంకా సమయం ఉంది. ఇప్పుడు ప్రజల సమస్యలపైనే పోరాటం చేస్తా.. పార్టీలు లాస్ట్ ఇయర్ మాత్రమే రాజకీయాలు చేయాలి. మిగతా నాలుగేళ్లు అభివృద్ధి చేయాలని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి జనంబాట రెండు రోజులపాటు హనుమకొండ, వరంగల్ ..మిగతా 3లో

# కమీషన్ల వల్ల రాష్ట్రం అధోగతి

నిర్మాణ అనుమతులకు 30 శాతం అడుగుతున్నారు
రియల్ ఎస్టేట్ రంగం దెబ్బ తింటున్నది
కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటు పడింది
హైదరాబాద్‌లో మేము 43 ఫ్లైఓవర్లు నిర్మించాం
రెండేళ్లలో చిన్న రోడ్డు అయినా వేశారా?
మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీత



**తెలంగాణ బ్యూరో, (ప్రజాస్వరం):**

రియల్ ఎస్టేట్ పర్మిషన్లకు, నిర్మాణ పర్మిషన్లకు 30 శాతం కమీషన్లను కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కుంటు పడిందన్నారు. పర్మిషన్లకు, నిర్మాణాలకు కమీషన్లు డిమాండ్ చేయడంతో రియల్ ఎస్టేట్ ..మిగతా 2లో

# పథకాలు రద్దు చేయడానికి నీ అబ్బ సొమ్మా...?




**తెలంగాణ బ్యూరో, (ప్రజాస్వరం):**

ఓట్ల కోసం ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ..మిగతా 2లో

**ఓటమి భయంతో ప్రలోభాలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి**
**అవినీతి సొమ్ములను జూబ్లీహిల్స్ లో అడ్డగోలుగా పంచుతున్న కాంగ్రెస్ పార్టీ అన్న కేటీఆర్**
**ప్రలోభాలకు గురికాకుండా నిండా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపు**
**యూసఫ్‌గూడలో కేటీఆర్ రోడ్ భారీ ర్యాలీ**
**అభివృద్ధి, సంక్షేమం రెండింటికి సమ ప్రాధాన్యత ఇచ్చాం**
**ఎన్ని అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందో గుర్తు తెచ్చుకోవాలి**
**కాంగ్రెస్ నాయకుల్లో ఓటమి భయం కనిపిస్తోంది**

# ముస్లింలు ఆర్ఎస్ఎస్ లో చేరొచ్చా?...




**ఆర్ఎస్ఎస్‌లోకి వచ్చే వారు మతాన్ని పక్కనపెట్టి రావాలన్న భగవత్**
**సంఘ్‌లోకి అడుగుపెట్టే వారంతా భారతమాత బిడ్డలేనని వెల్లడి**
**ఆర్ఎస్ఎస్‌ను రిజిస్టర్ చేయాల్సిన అవసరం చట్ట ప్రకారం లేదని స్పష్టీకరణ**

02

# మోదీ సామ్రాజ్యంపై మా పోరాటం...

**మోదీ సామ్రాజ్యంపై కాంగ్రెస్ పోరాటం**
**బ్రిటిషర్లపై గాంధీజీ చేసిన యుద్ధం లాంటిదని వ్యాఖ్య**
**ప్రధాని మోదీ భాషపై ప్రియాంక అభ్యంతరం**
**బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారంటూ ఆరోపణ**
**ఎన్నికల సంఘం అధికారులపైనా తీవ్ర విమర్శలు**
**కార్పొరేట్ మిత్రుల కోసమే మోదీ పాలన అని ఫైర్**



**నేషనల్ బ్యూరో, (ప్రజాస్వరం):**

ప్రధాని నరేంద్ర మోదీ సామ్రాజ్యంపై తమ పార్టీ చేస్తున్న పోరాటం ఒకప్పుడు మహాత్మా గాంధీ బ్రిటిషర్లపై చేసిన స్వాతంత్ర్య సంగ్రామం లాంటిదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ..మిగతా 3లో

# కాంగ్రెస్‌లోనే గొడవలు

**మా నాయకుల మధ్య విభేదాల్లేవు**
**ఫ్రీ బస్సులు.. డొక్కు బస్సులు**
**వాటివల్లే యాక్సిడెంట్లు**
**బీఆర్ఎస్‌కు కాళేశ్వరం ఎలాగో కాంగ్రెస్‌కు మూసీ అలాగే**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**



**తెలంగాణ బ్యూరో, (ప్రజాస్వరం):**

బీజేపీ నాయకుల మధ్య ఎలాంటి విభేదాల్లేవని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. నాంపల్లి బీజేపీ ..మిగతా 2లో





## హెచ్‌సీఏలో అవినీతి జరుగుతోంది

- ప్రతిభావంతులకు అవకాశాలు రావడం లేదు
- కొందరు అధికారులు లంచాలు తీసుకుంటున్నారు
- డబ్బు ఇచ్చేవారినే ఎంపిక చేస్తున్నారు
- సెలక్షన్ కమిటీపై అనేక ఆరోపణలున్నాయి
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

**తెలంగాణ బ్యూరో, (ప్రజాస్వరం):**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో జరుగుతున్న జూనియర్, సీనియర్ సెలక్షన్లపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవకాశం ఇవ్వకుండా, కొందరు అధికారాలు డబ్బు కోసం ఎంపికలను మలుపు తిప్పుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై త్వరలో కఠిన చర్యలు తీసుకోబోతున్నామని స్పష్టం చేశారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ, ''హెచ్‌సీఏలో జరుగుతున్న అక్రమాలను చాలా కాలంగా గమనిస్తున్నాం. ఇటీవల నాకు పలువురు తల్లిదండ్రులు వచ్చి తమ పిల్లలకు అన్యాయం జరుగుతోందని వాపోయారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను పక్కనబెట్టి, డబ్బు ఇచ్చిన వారినే ఎంపిక చేస్తున్నారని చెప్పారు. సెలక్షన్ కమిటీ సభ్యుల్లో కొందరు లక్షల రూపాయలు తీసుకున్నట్లు కూడా నాకు ఫిర్యాదులు వచ్చాయి'' అని తెలిపారు. ''క్రికెట్ అనేది ప్రతిభ ఆధారిత క్రీడ. కానీ, ఇక్కడ అవినీతి, రాజకీయ ప్రభావం పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభావంతులైన పిల్లలు ఉన్నారు. వాళ్లకు తగిన అవకాశాలు ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయం. హెచ్‌సీఏలో జరుగుతున్న ఈ దోపిడీని సహించం. బీసీసీఐకి కూడా అధికారికంగా ఫిర్యాదు చేయబోతున్నాం'' అని బండి సంజయ్ హెచ్చరించారు. అతను మరింతగా మాట్లాడుతూ, ''గతంలో టోర్నమెంట్లలో అద్భుత ప్రదర్శన చేసిన ఆటగాళ్లను కూడా ఎంపిక చేయలేదు. అంతా డబ్బు, పరిచయాలు ఆధారంగా జరుగుతోంది. క్రీడాసంస్థలు రాజకీయాల వేదికలు కాకూడదు. తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి వెళ్లే అవకాశాలు ఉన్న క్రీడాకారుల భవిష్యత్తు ఇలా నాశనం అవ్వకూడదు'' అన్నారు. ''హెచ్‌సీఏలో అవినీతి నెట్‌వర్క్ ఎంతవరకు విస్తరించిందో ప్రభుత్వం పరిశీలించాలి. బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలి. రాష్ట్రంలో క్రీడలకు న్యాయం జరగాలంటే క్లీన్ అడ్మినిస్ట్రేషన్ అవసరం. క్రీడాకారుల కన్నీళ్లతో ఎవరి కీర్తి నిలబడదు'' అని బండి సంజయ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. మొత్తంగా, హెచ్‌సీఏ సెలక్షన్‌లలో అవకతవకల ఆరోపణలు మరింత ఊపందుకున్నాయి. కేంద్ర మంత్రి వ్యాఖ్యలతో ఈ వ్యవహారం జాతీయస్థాయిలో చర్చనీయాంశమవుతోంది. త్వరలో బీసీసీఐ జోక్యం తప్పదని క్రీడా వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ముస్లింలు ఆర్‌ఎస్‌ఎస్ లో చేరొచ్చా?...

- ఆర్‌ఎస్‌ఎస్‌లోకి వచ్చే వారు మతాన్ని పక్కనపెట్టి రావాలన్న భగవత్
- సంఘ్‌లోకి అడుగుపెట్టే వారంతా భారతమాత బిడ్డలేనని వెల్లడి
- ఆర్‌ఎస్‌ఎస్‌ను రిజిస్టర్ చేయాల్సిన అవసరం చట్ట ప్రకారం లేదని స్పష్టీకరణ

**నేషనల్ బ్యూరో నవంబర్ 09(ప్రజాస్వరం):**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) లో ముస్లింలు చేరవచ్చా? అనే ప్రశ్నకు ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఆసక్తికరమైన సమాధానమిచ్చారు. బెంగళూరులో జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎవరైనా సంఘ్‌లోకి వచ్చేటప్పుడు తమ మతపరమైన గుర్తింపును పక్కనపెట్టి రావాలని స్పష్టం చేశారు. "సంఘ్‌లో బ్రాహ్మణులకు, ఇతర కులాల వారికి, ముస్లింలకు, క్రైస్తవులకు అంటూ ప్రత్యేకంగా ప్రవేశం ఏమీ ఉండదు. ఆర్‌ఎస్‌ఎస్‌లోకి వచ్చేటప్పుడు మీరు భారతమాత బిడ్డగా మాత్రమే రావాలి" అని ఆయన వివరించారు. ముస్లింలు, క్రైస్తవులు కూడా వస్తున్నారని, అయితే తాము వారి సంఖ్యను లెక్కించబోమని, వారి వివరాలు అడగబోమని తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ ను ఎందుకు రిజిస్టర్ చేయలేదంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపైనా ఆయన స్పందించారు. "సంఘ్ 1925లో బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైంది. అప్పుడు వారితో రిజిస్టర్ చేయించుకోవాలని మీరు ఆశిస్తున్నారా? స్వాతంత్ర్యం తర్వాత వచ్చిన చట్టాలు కూడా రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయలేదు. చట్ట ప్రకారం మేం 'వ్యక్తుల సమూహం' (బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్)గా గుర్తింపు పొందాం. ప్రభుత్వం మమ్మల్ని మూడుసార్లు నిషేధించింది... అంటే మమ్మల్ని గుర్తించినట్లే కదా? కోర్టులు కూడా ప్రతిసారీ ఆ నిషేధాన్ని కొట్టివేశాయి. హిందూ ధర్మానికి రిజిస్ట్రేషన్ లేదు కదా? అలాగే మాకు కూడా అవసరం లేదు" అని ఆయన వివరించారు.

# 2034 వరకు మాదే అధికారం

**మొదటిపేజీ తరువాయి**

తమదైన ముద్ర వేశారు. 20042014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉంటూ హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశాయి.

**అన్ని రంగాల్లోనూ కేసీఆర్ ప్రభుత్వం విఫలం..**

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసింది. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి 4 కోట్ల మంది ప్రజలకు ఇచ్చింది. భారత రాష్ట్ర సమితి హయాంలో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారు. వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారు. కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా? కాళేశ్వరం లేకుండానే మా ప్రభుత్వం అత్యధికంగా వరి పంటను ఉత్పత్తి చేసింది. గత పాలకులు ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? కల్వకుర్తి, ఎస్‌ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులన్నీ పెండింగులోనే పెట్టారు. ఎలాంటి ప్రయోజనం లేని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం మాత్రమే కేసీఆర్ పూర్తిచేశారు.

**కేటీఆర్ అరెస్ట్‌కు గవర్నర్ అనుమతివ్వలేదు**

కేటీఆర్ జీవితంలోనే అధికారం అనే రేఖ లేదు. కుమారుడి విషయంలో కేసీఆర్ ధ్రుతరాష్ట్రుడిలా మారారు. కేటీఆర్ దశే బాగాలేకపోతే కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ఏం లాభం? కేటీఆర్ ఎన్నికల ప్రచారం పుష్ప సినిమాలో శ్రీలీల ఐటమ్‌సాంగ్‌ను గుర్తుకు తెస్తోంది. 3 నెలలు అవుతున్నా కేటీఆర్ అరెస్ట్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వలేదు. కేసీఆర్ పెట్టిన ఏ పథకాన్ని కూడా నేను రద్దు చేయలేదు. వాటిని కొనసాగిస్తూ అదనంగా అనేక కొత్తపథకాలు తీసుకొచ్చాను. ఎస్సీ వర్గీకరణపై ఎవరూ చేయని సాహసం చేశాను. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపాను. దేశంలో ఎవరూ చేయని కులగణనను రాష్ట్రంలో చేసి చూపించాను. తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించాను. మహిళలకు ఉచిత ప్రయాణం సహా అనేక ఎన్నికల హామీలు నెరవేర్చాను.

**భాజపాకు డిపాజిట్ వస్తే దేశం మొత్తం గెలిచినట్లే**

రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు గుజరాత్ తరలి వెళ్లేందుకు భాజపా నేతలు కృషి చేస్తున్నారు. సెమీ కండక్టర్ల కంపెనీ ఆ రాష్ట్రానికి తరలించేందుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి యత్నిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాది ఫెవికాల్ బంధం. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించాం. ఇప్పటి వరకు విచారణ ఎందుకు ప్రారంభించలేదు? జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో డిపాజిట్ తెచ్చుకుంటే భాజపా దేశం మొత్తం



గెలిచినట్లే. మరో 8 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. నేను చెప్పేది రాసి పెట్టుకోండి.. 2034 జూన్ వరకూ కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది''అని రేవంత్ అన్నారు.

## కమీషన్ల వల్ల రాష్ట్రం అధోగతి

**మొదటిపేజీ తరువాయి**

రంగం దెబ్బతింటున్నదని ఆరోపించారు. హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాగంటి గోపీనాథ్ కుటుంబానికి, వారి పిల్లలకు అండగా నిలిచింది బీఆర్‌ఎస్ పార్టీ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక లేడీ వర్సెస్ రౌడీకి మధ్య జరుగుతున్నదని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. శుద్ధి చేసిన మంచి నీళ్లను ప్రతి ఇంటికి అందించకపోతే ఓటే అడగను అని చెప్పిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఎంతోమంది నాయకులు పాలించారు కానీ ఎవరు కూడా కనీసం తాగునీరు అందించలేదన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం, మోదీ ఆదర్శంగా తీసుకొని హర్ ఘర్ జల్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. 8 ఏళ్లయినా హర్ ఘర్ జల్ కార్యక్రమాన్ని కేంద్రం పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ రాకముందు హైదరాబాద్‌లో ట్యాంకర్లతో నీళ్లు కొనుక్కునే పరిస్థితి ఉండేదన్నారు. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే 10 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి లా అండ్ ఆర్డర్‌ను పర్యవేక్షించామని వివరించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన షీ టీమ్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, మహిళలకు భద్రతను పెంచిందన్నారు. పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ నిర్మించి, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో దేశంలో అతి ఎక్కువ వరి ధాన్యం పండే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందన్నారు. 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నుంచి 2023లో 2 కోట్ల 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తిని పెంచామన్నారు. పర్ క్యాపిటా ఇన్కమ్ 2014లో 1,24,000 ఉండేదని, 2023లో 3,74,000తో తెలంగాణ అగ్రగామి రాష్ట్రంగా నిలిచిందన్నారు. కేసీఆర్ పాలనలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడి పెట్టడానికి లైన్ కడితే కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం రైతులు లైన్‌లో నిల్చుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిపోయిందని, పిల్లల పెళ్లిళ్లకు, చదువులకు భూమి అమ్మదామంటే ధర లేక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అసమర్థత పాలనతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని మండిపడ్డారు. ఈరోజు ప్రజలంతా మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ చేసిన విధ్వంసాన్ని సరి చేయాలంటే మళ్లీ ఇంకెంత సమయం పడుతుందో అని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం 43 ఫ్లైఓవర్లు నిర్మించిందని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క చిన్న రోడ్డు అయినా వేశారా అని హరీశ్ రావు నిలదీశారు.



## కాంగ్రెస్‌లోనే గొడవలు

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ నాయకుల మధ్య ఎలాంటి గొడవలు లేవని, అవన్నీ కాంగ్రెస్‌లోనే ఉన్నాయని తెలిపారు. తమ పార్టీ నేతల గురించి మాట్లాడే ముందు ఆ పార్టీ నాయకుల గురించి చూసుకోవాలన్నారు. ఈ నెల 11న జరిగే పోలింగ్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చి ఓట్లు వేయాలని కోరారు. మత రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై విమర్శలు చేస్తున్నారని, మరి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ చేస్తున్నది ఏంటని ప్రశ్నించారు. ముస్లింలు ఉన్నది కాంగ్రెస్ వల్లే అని చెప్పడం మత రాజకీయం కాదా, క్రిస్టియన్ల వద్దకు వెళ్లి బీజేపీకి ఓటు వేయొద్దనడం మత రాజకీయం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్రం ఏం చేసిందని విమర్శిస్తున్నారని, మరి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏంటో చెప్పాలన్నారు. ఫ్రీ బస్సులు అని డొక్కు బస్సులు ఇచ్చారని, వాటికి ఇప్పుడు యాక్సిడెంట్లు అవుతున్నాయని, ముందు వాటిని సరి చేయాలని విమర్శించారు. బీఆర్‌ఎస్ కాళేశ్వరం పేరిట దోచుకుంటే, కాంగ్రెస్ మూసీ ప్రక్షాళన పేరిట దోచుకోవాలని చూస్తున్నదన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ చేసింది శూన్యమని, రూ.లక్షల కోట్లతో మూసీ చేపట్టాలని చూస్తున్నారని, దాని వల్ల ఎవరికి లబ్ధి జరగనున్నదని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చేతనైతే మూసీ ప్రక్షాళనపై డీపీఆర్ ఇవ్వాలని, అలా కాకుండా బీజేపీ అడ్డుకుంటున్నదని విమర్శిస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ కమీషన్ల సర్కార్ కొనసాగుతున్నదని విమర్శించారు.




## ఎమ్మెల్యే గండ్రకు శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి బండి నితిన్ గౌడ్

**రేగొండ,నవంబర్ 9(ప్రజాస్వరం):**

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బర్త్డే వేడుకలను పురస్కరించుకొని రేగొండ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి బండి నితిన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే గండ్ర బర్త్డే వేడుకలను తెలుసుకున్న విద్యార్థి బండి నితిన్ గౌడ్ తన మిత్రబృందంతో వెళ్లి బర్త్డే విషెస్ తెలిపారు. ప్రజా సంక్షేమమే ముందుకు నడుస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్తన్న నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుళ్లను కోరుకున్నట్టు తెలిపారు. నితిన్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర రాజకీయాల్లో యువతకు ఆదర్శంగా నిలుస్తూ యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిస్తున్న సందర్భంగా ఎందరో యువకులు ఆకర్షితులై ఎమ్మెల్యే గండ్ర పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరడం తనకు స్ఫూర్తినిస్తుందన్నారు.



# పథకాలు రద్దు చేయడానికి నీ అబ్బ సొమ్మా..?

**మొదటిపేజీ తరువాయి**

కేటీఆర్. ఇప్పుడు జూబ్లీహిల్‌స్‌లో మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపిస్తే.. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పతనం ప్రారంభం అవుతుందని. చెప్పారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చే షాక్‌కి అసలు మూడేళ్లు రేవంత్ రెడ్డి ఈ పదవిలో ఉంటారో.. లేక మూడు నెలల్లోనే దిగిపోతారో తేలిపోతుందని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి పనితీరు చూసి.. ఢిల్లీలో వాళ్ల అధిష్టానం కూడా కత్తులు నూరుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజల తరఫున బుద్ధి చెప్పే అవకాశం జూబ్లీహిల్స్ ప్రజలకి వచ్చిందని... ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ని ఓడించి బుద్ధి చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం కానీ.. రేవంత్ రెడ్డి అంత చిల్లరగా వ్యవహరించిన నాయకుడిని చూడలేదని మండిపడ్డారు కేటీఆర్. పెన్షన్ పెంచాలని అడిగినా.. ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని నిలదీసినా రేవంత్ రెడ్డి బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాదిమంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు అడుగుతే రేవంత్ రెడ్డి కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తూ వారిని విద్యకు దూరం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల నుంచి విద్యార్థులు దాకా ప్రతి వర్గానికి మొండిచేస్తున్న రేవంత్ రెడ్డి కొత్తగా అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసలు గెలిచిన ఎమ్మెల్యేలకే ఏమీ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం.. జూబ్లీహిల్‌స్‌ను అభివృద్ధి చేస్తుందంటే మాత్రం ఎవరు నమ్ముతారని అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన ఉండేదో.. రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలన ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు కేటీఆర్. పదేళ్ల పాటు అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్నారని గుర్తు చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నామని చెప్పారు. ఒకవైపు అభివృద్ధితో పాటు.. మరోవైపు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యత ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. అసలు.. కాంగ్రెస్ ఎన్ని అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందో గుర్తుతెచ్చుకోవాలని కోరారు కేటీఆర్. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ అందరినీ మోసం చేసిందని మండిపడ్డారు. తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడు ప్రజల మెడలో గొలుసులు కూడా లాక్కుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు.. ఫీజు రీయింబర్‌స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను కూడా రేవంత్ రెడ్డి ఇబ్బంది పెట్టారని చెప్పారు. ఫీజు రీయింబర్‌స్‌మెంట్ గురించి అడిగిన కాలేజీ యాజమాన్యాలను సైతం బెదిరించారని మండిపడ్డారు. రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు బకాయిలు చెల్లించకుండా వారిని మనోవేదనకు గురిచేస్తున్నారని చెప్పారు. ఈ రెండేళ్లలో ఒక్క మాట కూడా నిలబెట్టుకోని రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్రజలను కూడా మోసం చేస్తారని అప్రమత్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పి.. పేదల ఇల్లు కూలగొడుతున్నారని ఫైరయ్యారు కేటీఆర్. శనివారం, ఆదివారం వచ్చిందంటే పేదల ఇళ్లపైకి బుల్డోజర్ దండెత్తుతోందని మండిపడ్డారు. రెండేళ్లలోనే వేలాది ఇళ్లను నేలమట్టం చేసి పేదలను రోడ్డుపైకి లాగారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో ఇళ్లు కూలగొట్టే వాళ్లకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు కేటీఆర్. ప్రజలు కత్తి తమ చేతికి ఇస్తే.. బుల్డోజర్‌కు అడ్డంగా వెళ్లి పేదలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. బుల్డోజర్‌ను ఆపాలంటే కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. గతంలో సినిమా వాళ్లను జైల్లో పెట్టిన రేవంత్ రెడ్డి.. ఎన్నికల కోసం అదే సినిమా వాళ్లతో బలవంతంగా సన్మానం చేయించుకున్నారని చెప్పారు కేటీఆర్. అయితే.. సినీ కార్మికులు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారిని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఇక.. పోలీసులను కూడా ఈ కాంగ్రెస్ సర్కార్ ఎంతో ఇబ్బంది పెట్టిందని ఆయన గుర్తు చేశారు. పోలీస్ కుటుంబాలనే కొట్టించిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తీవ్రంగా మండిపడ్డారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే పోలీసులు, సినీ కార్మికులు సహా ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని అన్నారు కేటీఆర్. ఓటు వేయకపోతే పథకాలు ఆపుతామని రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన కేటీఆర్.. అసలు ఎవడబ్బ సొమ్మని పథకాలు ఆపుతారంటూ సూటిగా నిలదీశారు. బీఆర్‌ఎస్‌కు ఓటేస్తే.. కాంగ్రెస్ గల్లా పట్టి పథకాలను అమలు చేసేలా నిలదీస్తామని చెప్పారు. అంతేకాకుండా.. కొందరు




ఆకు రౌడీలు ఓటు వేయాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని.. వారి సంగతి కూడా తేలుస్తామని హెచ్చరించారు కేటీఆర్. గెలవకముందే బెదిరింపులకు దిగుతున్న ఈ కాంగ్రెస్ లీడర్లు.. పొరపాటున గెలిస్తే ఎన్ని అరాచకాలకు పాల్పడతారో ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు. నియోజకవర్గానికి వచ్చి ముస్లింలను కూడా బెదిరించిన రేవంత్ రెడ్డికి మైనార్టీ సోదరులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు కేటీఆర్. అసలు.. అసదుద్దీన్ ఒవైసీ ఎందుకు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్నారో చెప్పాలని నిలదీశారు. రేవంత్ రెడ్డి ఆర్‌ఎస్‌ఎస్ మనిషి.. గాంధీభవన్ మోహన్ భగవత్ నడిపిస్తున్నారని చెప్పిన ఇదే అసదుద్దీన్ ఒవైసీ.. ఇప్పుడు ఏం మారిందని రేవంత్‌కు సపోర్ట్ చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఇక.. ఓడిపోతామని తెలిసి ఓటు కోసం కాంగ్రెస్ నేతలు డబ్బులు పంచుతున్నారని అన్నారు కేటీఆర్. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బుల గురించి నిలదీయాలని చెప్పారు. దొంగ దారిలో గెలవాలని చూస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలంతా బుద్ధి చెప్పాలని అన్నారు. రెండేళ్ల క్రితం కాంగ్రెస్ ఎన్ని హామీలు ఇచ్చి మోసం చేసిందో మరోసారి గుర్తు చేసుకొని.. కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. 4 లక్షల మంది జూబ్లీహిల్స్ ఓటర్లకు.. 4 కోట్ల మందికి న్యాయం చేసే మంచి అవకాశం దక్కిందని.. కాంగ్రెస్ దిమ్మతిరిగేలా.. కారు గుర్తుపై ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కేటీఆర్.




# జన కళ్యాణ్ కారి దివస్ లో అందరూ భాగస్వాములు కావాలి

- **జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్ విజ్ఞప్తి**

**హుస్నాబాద్, ప్రజాస్వరం:**

బహుజన సమాజ్ పార్టీ హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పుల్లూరుఉమేష్ మరియు జిల్లా ఇంచార్జ్ దేగల వెంకటేష్ హాజరై మాట్లాడుతూ నవంబర్ 1 నుండి ప్రారంభమైన జన కళ్యాణ్ కారి దివస్ విరాళాల సేకరణ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజానీకం, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, యువత సంఘీభావంతో సహకరించాలని జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్, మన్యవర్ కాన్షీరామ్ చూపిన మార్గం పై నడిచే సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం చేసే పార్టీ అని గుర్తు చేశారు. రాజ్యాంగం బలంగా ఉంటేనే దళితులు, బహుజనులు, వెనుకబడిన వర్గాలు, కార్మికులు, కూలీలు, మహిళలు రక్షణలో ఉంటారని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే శక్తి దేశంలో ఏకైకగా బీఎస్పీ మాత్రమే అని అన్నారు. అందుకే ప్రతి కార్యకర్త మరియు ప్రజలు తమవంతు బాధ్యతగా విరాళం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జి బోయినీ బాబు, నియోజకవర్గ అధ్యక్షులు వెల్పుల రాజు, మాజీ జిల్లా అధ్యక్షులు డబ్బేడా యాదయ్య, కలకోటి వెంకన్న, గడ్డ మహేందర్, జెరిపోతుల రాజు తదితరులు పాల్గొన్నారు.



# మోదీ సామ్రాజ్యంపై మా పోరాటం...

**మొదటిపేజీ తరువాయి**

సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీమాంచల్ ప్రాంతంలోని కతిహార్, పూర్నియా, బరారీలలో నిర్వహించిన సభల్లో ఆమె ప్రసంగించారు. ప్రధాని మోదీ 'కట్టా' (నాటు తుపాకీ) వంటి పదాలు వాడటంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఒకవైపు అహింసకు ప్రతీక అయిన 'వందే మాతరం' అంటూనే, మరోవైపు తన పదవి గౌరవానికి భంగం కలిగించేలా ప్రధాని మాట్లాడుతున్నారు. ఇది ఆయన హోదాకు తగదు" అని ప్రియాంక విమర్శించారు. బీహార్‌లోని ప్రస్తుత దుస్థితికి ఎన్డీయే ప్రభుత్వమే కారణమని ప్రియాంక ఆరోపించారు. "రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్లే యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీని తప్పుగా అమలు చేయడం వల్ల చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కుప్పకూలిపోయి ఉద్యోగాలు లేకుండా పోయాయి" అని ఆమె అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రధాని మోదీ తన ఇద్దరు కార్పొరేట్ మిత్రులకు కట్టబెడుతున్నారని ఆమె ఆరోపించారు.

"70 ఏళ్ల కాంగ్రెస్ పాలన గురించి మాట్లాడే ఎన్డీయే నేతలు ఒకటి గుర్తుంచుకోవాలి. దేశంలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వాలే" అని ప్రియాంక స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు మహిళలకు రూ.10,000 ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఇది వారికి లంచం ఇవ్వడమేనని ఆమె విమర్శించారు. "కార్పొరేట్ సంస్థల రుణాలను మాఫీ చేస్తున్నారు, కానీ పేదలు మాత్రం తమ పిల్లల చదువుల కోసం తీసుకున్న అప్పులకు జీవితాంతం వడ్డీలు కడుతూనే ఉన్నారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలు బీజేపీ, దాని మిత్రపక్షాలపై విసిగిపోయారని, అందుకే అధికారంలో నిలిచేందుకు ఆ పార్టీ ఎన్నికల అక్రమాలకు పాల్పడుతోందని ప్రియాంక ఆరోపించారు. బీహార్‌లో ఏకంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని ఆమె సంచలన ఆరోపణ చేశారు. ఈ 'ఓట్ల దొంగతనం'లో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధులకు కూడా భాగస్వామ్యం ఉందని, ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్నందుకు ప్రజలు వారిని కూడా జవాబుదారీ చేస్తారని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో ఎన్డీయే భారీగా నష్టపోయిందని, విపక్ష కూటమి 75 నుంచి 80 స్థానాలు గెలుచుకోబోతోందని ధీమా వ్యక్తం చేశారు. చాలా మంది బీజేపీ అభ్యర్థులు ఓటమి పాలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# అధికారం ఎవరికీ శాశ్వతం కాదు

**మొదటిపేజీ తరువాయి**

జిల్లాల పర్యటనలో భాగంగా ఆదివారం హన్మకొండలోని కాళోజీ నారాయణ రావు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అనంతరం హన్మకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ లో మాట్లాడారు. రాష్ట్రంలో పాలక పక్షం, ప్రతిపక్షం పనిచేయటం లేదు. ప్రభుత్వాన్ని అడిగే పని జాగృతి చేస్తోందన్నారు. కేసీఆర్ తండ్రిగా పిలిస్తే వెళ్తాను. రాజకీయంగా వెళ్లే పరిస్థితి ఇక లేదన్నారు. బీఆర్ఎస్ లో నన్ను ప్రోటోకాల్ పేరుతో నిజామాబాద్ కే కట్టడి చేశారు. అసత్య ప్రచారంతో నన్ను బదునాం చేసే కుట్ర జరిగింది. కనీసం ఒక టీచర్ ను ట్రాన్స్ ఫర్ చేసుకునే పరిస్థితి నాకు లేకుండే. ఇంక అవినీతి ఎక్కడ చేస్తాననీ కవిత అన్నారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని రూ.11 వందల కోట్ల నుంచి రూ.17 వందల కోట్లకు పెంచారు. ఒక బినామీ కంపెనీకి పనులు ఇచ్చారు. అది హరీష్ రావు బినామీ కంపెనీ అని తెలుస్తుంది. దానిపై విజిలెన్స్ విచారణ వేసిన ప్రభుత్వం ఎందుకు నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. తెచ్చుకున్న తెలంగాణ కొందరి తెలంగాణ కాకుండా అందరి తెలంగాణ కావాలన్నారు. అసమానతలు లేని తెలంగాణ కావాలన్నదే నా లక్ష్యం అని కవిత అన్నారు. విద్య, వైద్యం విషయంలో తెలంగాణ ప్రజలు గుండె మీద చేయి వేసుకొని నిద్ర పోయే పరిస్థితి ఉండాలి. మహిళలు, విద్యార్థులు, యువతకు రాజకీయాల్లో అవకాశాలు రావాలి. స్టూడెంట్ యూనియన్ ఎన్నికలు మళ్లీ మొదలు పెట్టాలి. అలాంటప్పుడే కొత్త నాయకత్వం వస్తుంది. లేదంటే పొలిటిషియన్ పిల్లలు, వాళ్ల చుట్టాలే రాజకీయాల్లోకి వస్తున్నారన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి. నాలో ప్రశ్నించే తత్వం మారలేదు. ఇవ్వాళ రాష్ట్రంలో పాలక పక్షం, ప్రతిపక్షం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజీగా ఉన్నారు. ప్రజల తరపున అడిగేటోళ్లు లేరు. అందుకు మేము ఆ పని చేస్తున్నాం. జూబ్లీహిల్స్ చిన్న ఎన్నిక. ఈ ఎన్నికల్లో మాకు ఏ స్టాండ్ లేదు. బీసీ ల విషయంలో మా కమిట్ మెంట్ కొనసాగుతుంది.

**తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లా పాత్ర మరవలేనిది**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వరంగల్ జిల్లా పాత్ర మరవలేనిది. ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిన జిల్లా వరంగల్ అని కవిత అన్నారు. వరంగల్ అనగానే నాకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ గుర్తుకు వస్తారు. మా జాగృతి సంస్థకు ఆయన స్ఫూర్తి. మాకు మార్గదర్శనం చేసిన వారు. తెలంగాణ వ్యక్తులు రాజులకు, రాజ్యాలకు భయపడరు. బమ్మెర పోతన గారు అప్పటి రాజు రాజరాజనరేంద్రుడికి తాను రాసిన వాటిని అంకితమివ్వాలంటే అందుకు ససేమిరా అన్నారు. మహిళ అంటే అబల కాదు సబల అని నిరూపించిన రాణి రుద్రమ గడ్డ ఇది. వరంగల్ అంటే నేను ఉమ్మడి వరంగల్ గురించే మాట్లాడుతున్నాను. ఈ ప్రాంతానికి వస్తు వస్తూనే సమ్మయ్య నగర్ లో వరద బాధితులను కలిశాం. పరకాలలో ఏకు శ్రీవాణి అనే అమ్మాయి కుటుంబాన్ని పరామర్శించాము. వెల్ఫేర్ హాస్టల్ లో చదవుకునే శ్రీవాణి మూడు నెలల క్రితం ఆత్మహత్య చేసుకుంది. నిన్నటి పర్యటనలో మాదన్న పేట చెరువు, కాకతీయ విద్యార్థులతో ఛాయ్ పే చర్చా, ఇక్కడి లైబ్రరీ, ఎంజీఎం హాస్పిటల్ కు వెళ్లాం. కటాక్షపురం బ్రిడ్జి పనులకు సంబంధించి కూడా పరిశీలించామన్నారు.

**నా ఈ పర్యటనతో చాలా మంది జాగృతి గత పదేళ్లలో ఏం చేసిందని అడగవచ్చు?**

కానీ పదేళ్లలో కూడా ఇంటర్నల్ గా సమస్యల పై కొట్లాడాను. ఐతే కేంద్రంలో మూడు సార్లు గెలిచిన బీజేపీ తో మనకు పైసా పని కాలేదు. ఒక్క పెద్ద సమస్యను కూడా వాళ్లు తీర్చలేదు. వరంగల్ అంటే రైల్వే హబ్. అలాంటి వరంగల్ లో కూడా పెద్ద సమస్యను తీర్చలేదు. బీఆర్ఎస్ పదేళ్లలో పాలనలో కొన్ని మంచి పనులు చేసుకున్నాం. కానీ ఇంకా చాలా చేయాల్సి ఉండే. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా



ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లు పరిస్థితి ఉంది. ఏ సమస్యలపై విమర్శలు చేసి అధికారంలోకి వచ్చారో... ఆ సమస్యలన్నీ అలాగే పెండింగ్ లో ఉంచారు. అందుకే మనం తెలంగాణ బిడ్డలుగా ఆలోచన చేయాలి. బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు నన్ను నిజామాబాద్ లో పరిమితం చేశారు. ప్రోటోకాల్ అనే తాడుతో నన్ను కట్టడి చేశారు. ఉద్యమంలో బతుకమ్మ సంబరాల్లో తెలంగాణలోని ప్రతి పల్లె తిరిగాను. కానీ ఆ తర్వాత నన్ను నిజామాబాద్ కు మాత్రమే పరిమితం కావాలన్నారు. బీఆర్ఎస్ లో నేను మంత్రిని కాదు. సంతకంతో పనులు అయిపోయే పరిస్థితిలో లేకుండే. కానీ నా వద్దకు వచ్చిన వారికి శక్తిమించి పనులు చేసేందుకు ప్రయత్నించా. సీకేఎం కాలేజ్ ప్రొఫెసర్ గంగాధర శర్మ గారిని అడగండి. ఆ కాలేజ్ ను ప్రభుత్వ కాలేజ్ చేయాలని ప్రయత్నించిన కాలేదు. అప్పుడు సీఎం కూతురిని అయినప్పటికీ నాకే పని కావటానికి ఏడాది పట్టింది. ఆ విధంగా నన్ను కట్టిడి చేసినప్పటికీ...ఎన్నో సమస్యలను కేసీఆర్ గారి దృష్టికి తీసుకెళ్లాను.

**బీఆర్ఎస్ నుంచి నన్ను అకారణంగా సస్పెండ్ చేశారు.**

పార్టీ బాగు కోసం నేను అనేక సూచనలు చేసిన పట్టించుకోకుండా నన్ను అకారణంగా సస్పెండ్ చేశారు. అయినప్పటికీ నాకు తెలంగాణ మీద ఉన్న ప్రేమ, అవగాహనతో పోరాటం చేసేందుకు సిద్ధమయ్యాను.

ఫ్రెంచ్ విప్లవం అనేది స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నినాదంతో ప్రారంభమై సక్సెస్ అయ్యింది. భూమి, భుక్తి, విముక్తి కోసం చేసిన సాయుధ రైతాంగ పోరాటం విజయవంతమైంది. జమీందారీ వ్యవస్థ రద్దైంది. అలాగే నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణను కూడా సాధించుకున్నాం. కానీ తెలంగాణలో ప్రతి వర్గానికి న్యాయం జరగలేదు. ప్రతి కుటుంబంతో పాటు అన్ని వర్గాలు బాగుపడాలనే నేను పోరాటం చేస్తున్నాను. అది సామాజిక తెలంగాణ ద్వారానే సాధ్యమవుతుంది. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం అందరికీ కావాలి. అవకాశం వస్తే అధికారం వస్తుందని కవిత అన్నారు. కుల వివక్ష తీస్తేనే ఆత్మగౌరవం వస్తుంది. లేదంటే పైసా ఉండాలి. నాకు తెలిసి రెండే కులాలు. పైసలు ఉన్న కులం, లేని కులం. పైసలు ఉంటే కులం అడగకుండా ఫైవ్ స్టార్ రేంజ్ లో మర్యాద ఇస్తారు. పైసలు ఉంటే ఆటోమేటిక్ గా ఆత్మగౌరవం వస్తుంది. కానీ ఆ డబ్బు ఎలా రావాలి? ఇండియా ఈజ్ రిచ్. ఇండియా ఈజ్ పూర్ అంటారు. తెలంగాణ కూడా ధనిక రాష్ట్రం అంటాం. కానీ తెలంగాణలో అందరి వద్ద డబ్బు లేదు. ప్రతి ఒక్కరికీ ఆర్థిక స్వాతంత్రం కావాలి. రిజర్వేషన్లతో అవకాశాలు కాకుండా అందరికీ సమానంగా అవకాశాలు రావాలి. ముఖ్యంగా మహిళలు, పొలిటికల్ గా బ్యాక్ గ్రౌండ్ లేని వారికి కూడా రాజకీయ అవకాశాలు రావాలి. సామాజికంగా, ఆర్థికంగా తెలంగాణ బాగుపడాల్సిన అవసరముందని కవిత అన్నారు.



## శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, సింహాచలం

- **భక్తులతో కళకళలాడిన సింహాద్రి**
- **"సింహాచలం అప్పన్న దర్శనానికి. పోటెత్తిన భక్తులు**
- **"సమర్థవంతమైన క్యూ లైన్ నిర్వహణతో భక్తులకు సాఫీ దర్శనాలు"**

**సింహాచలం,నవంబర్ 09(ప్రజాస్వరం):**

కార్తీక మాసం సందర్భంగా ఆదివారం సెలవు రోజు కావడంతో, సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. అప్పన్న దర్శనాలతో ఆలయ ప్రాంగణం భక్తి నినాదాలతో మారుమ్రోగి సింహాద్రి నాధుని ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. భక్తుల సౌకర్యార్థం ఆలయకార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. సుజాత ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూ లైన్లు సమర్థవంతంగా నడిచేలా ఇంజనీరింగ్ విభాగానికి తగిన సూచనలు జారీ చేశారు. సహాయ కార్యనిర్వహణాధికారులు కె.తిరుమలేశ్వరరావు,వాడ్రేవు రమణమూర్తి పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది సమన్వయంతో క్యూ లైన్లలో భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. రద్దీ కారణంగా ఎక్కువ సమయం క్యూ లైన్లలో వేచి ఉండే భక్తుల కోసం మంచినీటి సౌకర్యం, వంటి మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచారు. దేవస్థానం అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో భక్తులు ప్రశాంతంగా, ఎలాంటి అసౌకర్యం లేకుండా శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దర్శనాన్ని పూర్తి చేసుకున్నారు. ఆలయ పరిసరాలు "జై జై శ్రీమన్నారాయణ" అంటూ భక్తి నినాదాలతో నిండిపోయాయి. భక్తులందరికీ దేవస్థానం తరపున ఈఓ శ్రీమతి ఎన్.సుజాత ధన్యవాదాలు తెలిపారు



## మాజీ కౌన్సిలర్ బ్రహ్మంచారి దంపతులకు సిల్వర్ జూబ్లీ శుభాకాంక్షలు.

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 09(ప్రజాస్వరం):**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 14వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, జర్నలిస్ట్ శ్రీనివాస్ యాదవ్ లు ఆయన నివాసానికి వెళ్లి శారద బ్రహ్మచారి దంపతులకు శాలువాలు కప్పి కేక్ కోసి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్రహ్మం చారి కుమారుడు శ్రీకాంత్ ఆచారి పాల్గొన్నారు.



# మత రాజకీయాలను తిప్పికొట్టాలి..

- **బండారు రమేష్ సిపిఎం రాష్ట్ర నాయకులు**

**యాదాద్రి భువనగిరి, నవంబర్ 09(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలి గొండ మండలం మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల్లో అనైక్యత సృష్టిస్తున్న మత రాజకీయాలను తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ పిలుపునిచ్చారు ఆదివారం రోజున సంగెం ప్రజానాట్య మండలి జిల్లా స్థాయి సాంస్కృతిక వైజ్ఞానిక శిక్షణ తరగతుల కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ ప్రతి పౌరునికి ఉందని కానీ దాన్ని రాజకీయాలకు వాడుకోకూడదని చెప్తున్నప్పటికీ దేశానికి పాలకులుగా ఉన్న బిజెపి మతం పేరుతో దేశంలో ప్రజల మధ్యన ఉద్రిక్తతలు సృష్టిస్తుందని అన్నారు. మతం వేరని రాజకీయాలు వేరని దృష్టిని మర్చిపోయి పాలకులుగా ఉన్న వారే మతాన్ని రాజకీయాలకు ముడి పెట్టడం దుర్మార్గమని అన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న రాజకీయ పార్టీల విధానాలను ప్రజలు అర్థం చేసుకోవడంతో పాటు దాన్ని ఓడించడమే ఏకైక కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా దేశపాక రవి వ్యవహరించగా, ఈ శిక్షణా తరగతుల్లో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటిపాక శివ,




ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఎం శాఖ కార్యదర్శి భీమనబోయిన జంగయ్య, పిఎన్ఎం జిల్లా మండల నాయకులు,గోషిక కరుణాకర్,గంటేపాక శ్రీకృష్ణ,మేడి ముకుంద,రాధారపు మల్లేశం,రుద్రపల్లి రామలింగం,ఏటెల్లీ నరసింహ,ఎర్ర వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు

# విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వై.యస్.ఆర్.సి.పి "ప్రజా ఉద్యమం" పోస్టర్ ఆవిష్కరణ చేసిన - కె.కె రాజు

**విశాఖపట్నం,నవంబర్ 09(ప్రజాస్వరం):**

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా ఈనెల నవంబర్ 12 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలకు సంబంధించి వై.యస్.ఆర్.సి.పి "ప్రజా ఉద్యమం" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త * కె.కె రాజు * ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు



చింతకాయల సన్యాసిపాత్రుడు,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,కె.వి.యన్ శశికళ,సీనియర్ నాయకులు సతీష్ వర్మ,పేడాడ రమణి కుమారి,అంబటి శైలేష్,యం.సునీల్ కుమార్,కర్రీ రామారెడ్డి,తుళ్ళి చంద్రశేఖర్,బీశెట్టి ప్రసాద్,జక్కంపూడి సత్యనారాయణ,మల్లీశ్వరి,గంగమహేష్,పద్మాశేఖర్,మెరువ గణేష్,లక్ష్మణ్,బద్రి,సతీష్,సూర్య,మహాదాస్య గోపి,బాధ శ్రీనివాసరావు,లోకేష్,సంతోష్,మౌనిక, రమా, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రం వద్ద 2,000 ధాన్యం బస్తాల నిలిపివేత

**రామయంపేట. 09 ( ప్రజా సర్వం )**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం లోని దామరచెరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రం వద్ద లారీలు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 2,000 ధాన్యం బస్తాలను తూకం వేసి తరలించేందుకు సిద్ధం చేసినా, లారీల కొరత వల్ల అవి అక్కడే నిలిచిపోయాయి. అధికారులు తక్షణమే స్పందించి, లారీలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు



# స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు చిన్ననాటి స్నేహితులు

**రామాయంపేట. 09 (ప్రజా సర్వం)**

మెదక్ జిల్లా రామయంపేట పట్టణంలో లోన్ యాప్ల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న రామాయంపేట పట్టణానికి చెందిన సామల శ్రీశైలం కుటుంబానికి ఆయన చిన్ననాటి స్నేహితులు ఆర్థికంగా అండగా నిలిచారు. 2005 సంవత్సరంలో పదో తరగతి చదివిన తోటి విద్యార్థులు చందాలు పోగు చేసి, శ్రీశైలం కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు శ్రీశైలం కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

- దేవాలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం శుభసూచకం : ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ
- పెద్ద ఎత్తున పాల్గొన్న వంజరి కులస్తులు

**ప్రజా స్వరం ,మేడ్చల్, :**



శ్రీశ్రీశ్రీ దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వంజరి కులస్తుల సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం అభినందనీయంమని రాష్ట్ర వంజరి సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షులు సన్నీ కుమార్ అన్నారు. కార్తీకమాసం పురస్కరించుకొని ఆదివారం మేడ్చల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వంజరి కులస్తుల సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వంజరి కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజలను విజయవంతం చేశారు.

**అభినందించిన ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ :**

శ్రీశ్రీశ్రీ దాక్షాయిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలకు ముఖ్యఅతిథిగా ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో ఇలా సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడం శుభసూచకమని తెలిపారు. అదేవిధంగా వంజరి సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గీతా మధుకర్, సాటె నరేందర్, ప్రమోద్ కుమార్, ఎదుగని శేఖర్, రఘు, సింహం, వంశీ, శ్రీనివాస్ తదితరు కులస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం : విట్టల్ రెడ్డి

**మనోహరబాద్ ( ప్రజాస్వరం ) :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం విజయవంతంగా ముగిసిందని నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గుండెలకు హత్తుకుని దీవిస్తున్నారని మనోహరాబాద్ మండల మాజీ వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో జరిగిన ప్రచారంలో ముఖ్య నాయకుడిగా పని చేసిన విట్టల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూస్తున్నారని ఆయనను గెలిపించే బాధ్యత మాదేనని ప్రజలు చెప్పడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. నవీన్ యాదవ్, ఆయన తండ్రి శ్రీశైలం యాదవ్ లు ప్రతిరోజు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేయడమే వారి అలవాటుగా మార్చుకున్నారని స్థానిక ప్రజలు చెప్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించి వారి రుణం తీర్చుకుంటామని అక్కడి ప్రజలు చెప్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చేపడుతున్న అభివృద్ధి ని చూసి ఓట్లు వేసి నవీన్ యాదవ్ గెలిపిస్తామని అక్కడి ఓటర్లు తెలిపినట్లు వివరించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీతో గెలిపించి నవీన్ యాదవ్ కు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఎదురులేదని ఈ గెలుపుతో మరోసారి రుజువు కానందుని విట్టల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు చేపట్టిన ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ పార్టీకి ఎంతో అనుకూలమైన అంశమని ప్రజలు మంత్రులతో మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు మా బాధ్యత అంటూ చెప్పడం గమ నార్హమని అన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో గత 20 రోజులుగా నియోజకవర్గం లో ప్రచారం జరిగిన తీరును చూస్తే ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. నర్సారెడ్డి చేపట్టిన ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం కాంగ్రెస్ పార్టీకి మరింత లాభదాయకంగా మారిందని తెలిపారు.







# సీఎస్ఐ పాస్టరేట్ ఎన్నికల్లో జిఎస్పీ ప్యానెల్ విజయం

- 814 ఓట్ల తో గంట సంపత్ మొదటి స్థానం...

**మెదక్ నవంబర్ 09 (ప్రజా స్వరం)**

కేథడ్రల్ పాస్టరేట్ కమిటీ ఎన్నికలు జిఎస్పీ ప్యానెల్ విజయం సాధించింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ పాస్టరేట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో 20 మంది సభ్యుల ఎన్నిక కోసం మొత్తం 60 మంది అభ్యర్థులు మూwడు ప్యానెల్స్ జీఎస్పీ, పాస్నెట్, ఆల్ఫా ఒమేగా ప్యానెల్ల తరపున పోటీపడ్డారు. ఈ తరుణంలో ఓటర్లు 1712 మంది ఉండగా 1451 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో 84.75% పోలింగ్ నమోదైంది. శనివారం సాయంత్రం ఓట్ల లెక్కింపు ప్రారంభించి, అర్ధరాత్రి వరకు ఫలితాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల్లో జీఎస్పీ ప్యానెల్ విజయం సాధించగా జిఎస్పీ ప్యానెల్ కు చెందిన గంట సంపత్ కు 814 ఓట్ల తో అత్యధిక మెజారిటీ రావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ బీటర్ ఇంచార్జీ శాంతయ్య, మినిస్ట్రియల్ కమిషనరీ విల్సన్, డిసిసి వైస్ చైర్మన్ జేసుదాస్, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు పద్మారావు, జ్ఞాన ప్రసాద్ విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మెదక్ నవంబర్ 09 (ప్రజా స్వరం)**

హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన 199798లో 7 వ తరగతి బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు ఒక్కచోట చేరి సందడి చేశారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గత స్మృతులను గుర్తు చేసుకొని, సంతోషంగా గడిపారు. ఉపాధ్యాయులు, నీలకంఠంసార్. సురేఖల మేడం. విద్యార్థులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర పౌర సమాచార కమిషనర్‌ను కలిసిన మహ్మద్ యూసుఫ్ అలీ

**మెదక్ నవంబర్ 09 (ప్రజా స్వరం)**

తెలంగాణ రాష్ట్ర పౌర సమాచార కమిషనర్ బి.అయోధ్య రెడ్డి నివాసంలో మెదక్ జిల్లా టియుడబ్ల్యూజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ అలీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశాలు జారీ చేశామని, ప్రజలకు సైతం తమ వంతు కృషి చేసి సమాచార హక్కు చట్టాన్ని పటిష్టం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం ఖాయం

**దౌల్తాబాద్, నవంబర్ 9 (ప్రజాస్వరం)**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించబోతున్నారని కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలను జూబ్లీహిల్స్ ప్రజలు గమనిస్తున్నారని, అందుకే ప్రజలు అధికార పార్టీ కాంగ్రెస్‌కు పట్టం కడతారని ఆయన తెలిపారు.గత పదేళ్లపాటు జరిగిన కెసిఆర్ పాలన ప్రజలను విసిగించిందని, ఇప్పుడు ప్రజలు మార్పు కోసం ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.



## క్రమశిక్షణకు ప్రతీక... విద్యాభివృద్ధికి అంకితభావం

- **జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మాదం శంకరయ్య.**

**వనపర్తి,నవంబర్ 09 (ప్రజాస్వరం):**

వృత్తిపట్ల క్రమశిక్షణ,విద్యార్థుల పై శ్రద్ధ, సహచర ఉపాధ్యాయుల మన్ననలు పొందిన ఆదర్శ ఉపాధ్యాయుడు చందాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీ మాదం శంకరయ్య అని నారాయణపేట డిఇఓ గోవిందరాజులు అన్నారు. వనపర్తి మండలం చందాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాదం శంకరయ్య పదవి విరమణ సన్మాన సభ వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సభకు చందాపూర్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కె. బొజ్జిబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి విజయ లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణపేట విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ "శంకరయ్య క్రమశిక్షణ, అంకితభావానికి ఆదర్శం. తన ఉద్యోగ జీవితమంతా విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. విద్యార్థుల్లో మానవ విలువలను నూరిపోసి, వారిని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దడమే తన ధ్యేయంగా పెట్టుకున్నారని ప్రశంసించారు. గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ "శంకరయ్య బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి, విద్యా రంగంలో నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. జిల్లా అధికారుల మన్ననలు పొందడమే కాకుండా, పాఠశాల స్థాయిలో అనేక నవీన పథకాలను విజయవంతంగా అమలు చేశారని ఆయన ఆయన సేవలను ప్రశంసించారు. శంకరయ్య ఉపాధ్యాయుడిగా తన కెరీర్‌ను ప్రారంభించిన రోజునుండి విద్యార్థుల అభివృద్ధి పట్ల ఆసక్తి, తల్లిదండ్రుల అవగాహన సమావేశాలు, పాఠశాల పర్యావరణ సంరక్షణ, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపు వంటి కార్యక్రమాలకు ఎప్పుడూ ముందుండేవారని, ఆయా పాఠశాలల్లో ఫలితాలు నిరంతరం మెరుగుపడి, జిల్లాలో ఆదర్శ విద్యాసంస్థగా నిలిచేలా చేశారని, సహచరుల మన్ననలు, అధికారుల ప్రశంసలుపొందారనిపలువురువక్తలుకొనియాడారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల విద్యాధికారి మద్దిలేటి, గోపాలపేట మండల విద్యాధికారి చంద్రశేఖర్ , గెజిటెడ్ అధికారుల సంఘ అధ్యక్షుడు ఈ. వరప్రసాదరావు, జిల్లా ఎ సి జీవో గణేష్, ఎంఈఓ ప్రభాకర్ , పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఎం బౌద్ధరెడ్డి, కార్యదర్శి సూరి చంద్రశేఖర్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవిప్రసాద్, కార్యదర్శి కృష్ణయ్య, జిల్లాలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, కుల బంధువులు, మిత్రులు పాల్గొని శంకరయ్యను ఘనంగా సన్మానించారు. సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ "శంకరయ్య మా అందరికీ ప్రేరణ. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఆయన చూపిన చిత్తశుద్ధి చిరస్మరణీయం" అని అభిప్రాయపడ్డారు.





# యువత సేవా కార్యక్రమాలలో పాల్గొనాలి

- **బాలాజీ నగర్ హనుమాన్ ఆలయంలో విశ్వహిందూ, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**జవహర్ నగర్, నవంబర్ 9, ప్రజాస్వరం:**

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ హుతాత్మ దివాస్ సందర్భంగా ఆదివారం బాలాజీ నగర్ మార్కెట్ రోడ్ లోని శ్రీ అభయాంజనేయ దేవాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాము నాయక్ ప్రారంభించారు. యువకులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బజరంగ్దళ్ తెలంగాణ రాష్ట్ర సహా సంయోజక్ శ్రీకాంత్ మాట్లాడుతూ... బజరంగ్దళ్ కార్యకర్తలు ఎప్పుడు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజాన్ని, ధర్మాన్ని, దేశాన్ని కాపాడుతూ వస్తున్నారు అలాగే హిందూ యువత కూడా రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సంయోజక కుమారస్వామి గారు,బాలాజీ నగర్ సంయోజక్ కాల కార్తీక్,ప్రశాంత్,వంశీ,నవీన్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.




# గుమ్మడిదల మండల బాజాప శాఖ ఆధ్వర్యంలో మండల సమావేశం

**గుమ్మడిదల నవంబర్ 9 (ప్రజాస్వరం)**

గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో గుమ్మడిదల మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బాడీ సమావేశం మండల అధ్యక్షులు కావలి ఐలేష్ మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ప్రారంభించారు! ఈ సమావేశంలో పలు ఎజెండా అంశాలను మెరిట్ బుక్కులో తీర్మానించారు!ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు ఏ యొక్క ఆదేశాలు ఇచ్చిన మండల సీనియర్ నాయకులు భూత్ అధ్యక్షులు అందరూ చురుగ్గా పాల్గొని పార్టీని బలోపితం చేసే విధంగా అందరూ కృషి చేయాలని, పార్టీ కార్యక్రమాలు ఎ ఆదేశాలిచ్చినా శక్తి కేంద్రాల ఇన్చార్జులు, అధ్యక్షులు అందరూ చురుగ్గా పాల్గొనాలని అని సూచనలు ఇచ్చారు! ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు రవీందర్ రెడ్డి, రాజు,ఉపాధ్యక్షులు కృష్ణ, సంజీవ బూత్ అధ్యక్షులు, మురళి చారి శివ రాత్రి రాజు మండల నాయకులు, చింతల యాదగిరి, రాంరెడ్డి ముత్యాల గౌడ్, గంగా గౌడ్,మనోజ్ కుమార్, మహిళ నాయకులు తదిరులు పాల్గొన్నారు,

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండా

**దౌల్తాబాద్ నవంబర్ 9 (ప్రజాస్వరం)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఉత్సాహం తారస్థాయికి చేరుకుంది. ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన శనివారం, షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని సమత కాలనీలో 4, 5, 6, 7, 8 వార్డులలో కాంగ్రెస్ పార్టీ తరపున భారీగా ప్రచారం సాగింది.దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక, చేగుంట, తొగుట, రాయపోల్ మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. అభివృద్ధి, సంక్షేమం అందించే చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి" అని ఓటర్లను కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే సాధ్యమని, అధికార పార్టీకి అండగా నిలవడం ద్వారా ప్రజా ప్రయోజనాలు మరింత విస్తరించుతాయని తెలిపారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం నవీన్ యాదవ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని, మీ విలువైన ఓటుతో ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక, చేగుంట, తొగుట, రాయపోల్ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



# ప్రజల ఆరోగ్య రక్షణకై ముందడుగు వేసిన లయన్స్ క్లబ్

- **ఇందిరానగర్‌లో వైద్య శిబిరానికి మంచి స్పందన**
- **300 మందికి వైద్య సేవలు అందించిన లయన్స్ క్లబ్**

**కాప్రా,నవంబర్ 09(ప్రజాస్వరం):**



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ ఇందిరానగర్ పరిధిలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బంజారా ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లయన్ క్లబ్ సీనియర్ జయ మోహన్, డైరెక్టర్ సత్య సునిత, 320-డి లయన్స్ క్లబ్ బృందం మరియు చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ కలిసి నిర్వహించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో డెంటల్ చెకప్, జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్, బ్లడ్ టెస్టులు, ఈసీజీ వంటి వైద్య సేవలను సుమారు 300 మందికి ఉచితంగా అందించారు. క్లోన్ డెంటల్ హాస్పిటల్, సోలిస్ ఐ హాస్పిటల్, ఓజోన్ హాస్పిటల్ వైద్య బృందాలు ఈ శిబిరంలో పాల్గొని సేవలందించాయి. స్థానికులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, మన ప్రాంతంలో ఇంత పెద్ద స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప విషయం. వృద్ధులు, మహిళలు, పిల్లలకు ఇది ఎంతో ఉపయోగపడింది అని అభిప్రాయపడ్డారు. ఇంకా కొంతమంది స్పందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెద్ద క్యూలు ఉండటం వల్ల వైద్య పరీక్షలు చేయించుకోవడం కష్టమవుతుంది. ఇలాంటి శిబిరాలు తరచుగా నిర్వహిస్తే ఆరోగ్య అవగాహన పెరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి.వి. నరసింహారెడ్డి,ప్రధాన కార్యదర్శి కాటేపల్లి శివారెడ్డి,ఉపాధ్యక్షులు పి.వెంకట్,కృష్ణారెడ్డి,రమణ నాయక్,సంయుక్త కార్యదర్శి ఎన్. వెంకట్రావు,టి.వెంకటేష్, కోశాధికారి ఏ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
10.11.2025
సోమవారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com




# నవంబర్ 10న కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నా జయప్రదం చేయండి

- **ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**

**వలిగొండ,నవంబర్ 09 (ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనే జీవో 34ను అమలు చేయాలని నవంబర్ 10న జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నాని జయప్రదం చేయాలని వి కలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి వలిగొండ మండలం సెంటర్లో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ కా ర్యక్రమాన్ని హాజరై జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం 34 ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మధ్య జిల్లాలో అందుబాటు లో ఉన్న ఉద్యోగులను సర్దుబాటు చేసి విక లాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని 2022 డిసెంబర్ 2వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వం జీవో ఇచ్చి 3 సంవత్సరాలు అవుతున్న అమలు కావడం లేదు.వికలాంగుల సంక్షేమం కోసం నిర్వహణ కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ను జిల్లా స్థాయిలో తిరిగి నియమించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసిన విక లాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని గతంలో విడుదల చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేసింది.జిల్లా స్థాయిలో వికలాంగులకు సమర్థవంతమైన సేవలు అందించడానికి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ నుండి విక లాంగుల సంక్షేమ శాఖను విభజించాలని గత ప్రభుత్వం నిర్ణయం చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న జీవో నెం 34 అమలు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల గౌరవ అధ్యక్షులు ఎర్ర బజార్, అధ్యక్షురాలు బర్ల పార్వతమ్మ, కార్యదర్శి కందుల కృష్ణమూర్తి,మండల నాయకులు ఎంజమూరి స్వామి,మండల నాయకులు మోటే బుచ్చిబాబు, ఎదురుగట్ల రవి,ఎదురుగట్ల కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్తమ్మకు 3 లక్షల ఆర్థిక సాయం

- **మంత్రి వాకిటి శ్రీహరి చేత యల్ఓసి అందజేత**

**మక్తల్,నవంబర్ 09 (ప్రజాస్వరం):**


మక్తల్ ప్రాంతానికి చెందిన సత్తమ్మ, వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్సకు ఆర్థిక సాయం కోరగా పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, క్రీడా, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు.బాధితురాలికి ముఖ్య మంత్రి సహాయనిధి కింద మూడు లక్షల రూపాయల సాయం మంజూరు చేయించి ఆదివారం తన నివాసంలో అందజేశారు. సత్తమ్మకు మెరుగైన చికిత్స లభించి త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా ఉంటుంది. సత్తమ్మ కుటుంబం ఆయురారోగ్యాలతోఆనందంగా ఉండాలి"అని తెలిపారు.



# విశాఖపట్నంలో “స్కూబా డైవింగ్ అడ్వెంచర్ కోర్స్ 2025”.

**విశాఖపట్నం,నవంబర్ 09(ప్రజాస్వరం):**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వివిధ జిల్లాల నుండి వచ్చిన 105 మంది ఎన్‌సీసీ కేడెట్లు (80 మంది సీనియర్ డివిజన్ బాలురు మరియు 25 మంది సీనియర్ వింగ్ బాలికలు) నవంబర్ 3 నుండి నవంబర్ 12, 2025 వరకు విశాఖపట్నంలో నిర్వహించబడుతున్న “స్కూబా డైవింగ్ అడ్వెంచర్ కోర్స్ 2025” లో పాల్గొంటున్నారు.ఈ కోర్సు సర్జన్ కమాండర్ ఏ. నరసింహరావు, కమాండింగ్ ఆఫీసర్, 4 (A) నేవల్ మెడికల్ యూనిట్ ఎన్‌సీసీ వారి నాయకత్వంలో, గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ ఎన్‌సీసీ, విశాఖపట్నం ఆధ్వర్యంలో సమన్వయం చేయబడుతోంది. కమాండర్ గౌరవ్ మిశ్రా, ఆఫీసర్‌ఇన్‌చార్జ్, కమాండ్ క్లియరెన్స్ డైవింగ్ టీమ్, విశాఖపట్నం వారి మార్గదర్శకత్వంలో, ఎన్‌సీసీ కేడెట్లకు నేవీ డైవర్స్ ద్వారా స్కూబా డైవింగ్, స్నార్కెలింగ్ మరియు ఫిన్ స్విమ్మింగ్ లో శిక్షణ ఇవ్వబడుతుంది.కోర్సు ప్రారంభానికి ముందు, కేడెట్లు INS విరభు వద్ద ప్రీడైవింగ్ మెడికల్ ఎగ్జామినేషన్ underwent చేసి, ప్రస్తుతం INHS కళ్యాణి లోని ఆరోగ్య బ్లాక్ లో నివసిస్తున్నారు.ఈ కోర్సు “ఏకతా మరియు క్రమశిక్షణ” విలువలను కఠినమైన శిక్షణ ద్వారా అలవర్చడం, సాహసస్ఫూర్తిని పెంపొందించడం, మరియు పాల్గొనే కేడెట్లలో నిస్వార్థ సేవా భావం,స్నేహభావం వంటి ఆదర్శాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.






# కాటం నారాయణరెడ్డి కి చిన్నారెడ్డి ఘన నివాళులు.

**పెద్దమందడి,నవంబర్ 09 (ప్రజాస్వరం):**


మండల పరిధిలోని దొడగుంటపల్లి మాజీ సర్పంచ్ కాటం నారాయణరెడ్డి చిత్రపటానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. నారాయణరెడ్డి అక్టోబర్ 30న అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆదివారం వారి నివాసంలో జరుపుకున్న దశదినకర్మ కు చిన్నారెడ్డి హాజరై నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.



## శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ నాయకంటి నరసింహశర్మ

- **తెలుగు,సంస్కృత సాహిత్యానికి చేసిన సేవలకు ప్రతిష్ఠాత్మక గౌరవం.**

**వనపర్తి,నవంబర్ 09(ప్రజాస్వరం):**



తెలుగు, సంస్కృత సాహిత్యాలలో విశిష్ట కాంతిని వెదజల్లుతూ సాహిత్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ బ్రహ్మశ్రీ నాయకంటి నరసింహశర్మ ను అంతర్జాతీయ సాహిత్య సంస్థ “శ్రీ శ్రీ కళావేదిక” సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది. డాక్టర్ నరసింహశర్మ కవిత్వం, వ్యాసరచన, పరిశోధన రంగాలలో తనదైన ముద్ర వేశారు. తెలుగు భాషకు, సంస్కృత సాహిత్యానికి సేవలందించిన ఆయనకు ఈ నియామకం గౌరవప్రదమని సాహితీవేత్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, కార్యదర్శి ఓంకార్, నారాయణరెడ్డి, బైరోజు చంద్రశేఖర్, బండారు శ్రీనివాస్, గంధం నాగరాజు, కాలగమనం నిరంజనయ్య, బొజ్జి బాబు, రామకృష్ణారెడ్డి తదితరులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. డాక్టర్ నరసింహశర్మ నియామకం వనపర్తి జిల్లా సాహిత్య వేత్తలకు గర్వకారణమని,ఆయన సాహిత్య కాంతి మరింత విస్తరించాలని వారు ఆకాంక్షించారు.

# ముంగరమడుగు వైఎస్ఆర్ పార్టీ గ్రామసభలో యువత టిడిపి పార్టీ నుంచి వైసీపీలో చేరిక

- **వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎట్టేరి నాగరాజు.**

**బంగారుపాలెం,నవంబర్ 09(ప్రజాస్వరం):**

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం ముంగరమడుగు గ్రామపంచాయతీలో ఆదివారం నిర్వహించిన వైఎస్ఆర్సిపి పూతలపట్టు సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామ సభలో పార్టీ అధ్యక్షులుగా ఎట్టేరి నాగరాజు నియమింపబడ్డారు. ముంగరమడుగు గ్రామ యువత, కూటమి ప్రభుత్వం యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇవ్వకపోగా, సూపర్ సిక్స్ హామీలను సక్రమంగా అమలు చేయకపోవడం పట్ల నిరుత్సాహపడి వైయస్సార్సిపి పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన 17 కాలేజీలను, కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడం పట్ల, వైయస్ఆర్సీపీ పార్టీ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణతో త్వరలో గవర్నర్ కు సమర్పించనున్నట్లు వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ఉచిత హామీలు చెప్పి ఇవ్వకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నట్లు, కూటమి ప్రభుత్వాన్ని ఇప్పటికే వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో వైయస్సార్సిపి పార్టీ ప్రజా ఉద్యమ కార్యక్రమ పోస్టర్ ను సభలో ఆవిష్కరించారు. ఈనెల 12వ తేదీ పూతలపట్టు లో నిర్వహించే సభకు గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరు 50 మందికి తక్కువ కాకుండా హాజరుకావాలని డాక్టర్ సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లలితా థామస్, రాష్ట్రపాలఏకిరి సంఘ అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా, మండల వైస్ ఎంపీపీ శిరీస్ రెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తిమ్మోజిపల్లి ప్రకాష్ రెడ్డి, థామస్, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు,మండల యువత అధ్యక్షులు గజేంద్ర,మండల సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్ బాబు,మండల నాయకులు కొత్తపల్లి మహేంద్ర,భాష్యంలోకేష్ నాయుడు,కిరణ్,ఖాదర్ బాషా, చిన్న, ముంగర మడుగు చంద్ర, రవి,సోము ,గ్రామస్తులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రామడుగు వీరభద్రాచారికి ఘన సన్మానం

**ఖమ్మం,నవంబర్ 09 (ప్రజాస్వరం):**

ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వై ద్యులు రామడుగు వీరభద్రాచారిని విశ్వకర్మ ఎంప్లాయిస్‌ప్రొఫెషనల్స్‌డెవలప్మెంట్ సర్వీస్‌ఖమ్మం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.

కార్తిక వన సమారాధన చెరుకూరివారి మామిడి తోటలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారిని విద్యుత్ శాఖ ఖమ్మం ఎస్ ఇ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, వేదాస్ అధ్యక్షులు చెన్నోజు పుల్లయ్య , ప్రధాన కార్యదర్శి జయంతి శ్రీనివాస్ , కోశాధికారి సున్నం వెంకట రమేష్ , రాష్ట్ర సంఘం నాయకులు చిట్టోజు రమేష్ తోపాటు సంఘ సభ్యులు వీరభద్రాచారి ని శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానం చేశారు. పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచారి మాట్లాడుతూ ప్రతి ఇరవై ఏడు రోజులకో సారి వచ్చే పుష్యమి నక్షత్రం రోజున ఒక సంవత్సరం నుండి పదహారు సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు ఆయుర్వేద ఇమ్యూనిటి చుక్కలమందు రామభద్ర ఆయుర్వేద మూలికాయోగ పీఠం ఖమ్మం ఆధ్వర్యంలో ఉచితంగా వేస్తున్నట్లు దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విశ్వకర్మ పంచ వృత్తుల వారు యాంత్రికరణ దాటికి తట్టుకోలేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది మంచిది కాదని, పంచ వృత్తుల వారికి మనోధైర్యం కల్పించేందుకు ఖమ్మం లో నివీడియోస్ కాలనీలో ఉన్న తమ నివాసం లోఉచితంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వీరభద్ర చారి పిలుపునిచ్చారు. ఆయుర్వేద మూలికాయోగ పీఠం చేస్తున్న ఉచిత సేవలకు గుర్తింపుగా ఘన సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# లంబాడీల వనభోజనం మహోత్సవ కార్యక్రమం విజయవంతం.

**ఖమ్మం నవంబర్ 9 (ప్రజాస్వరం)**

రఘునాథపాలెం ఆర్ జి బి మామిడి తోటలో ఆదివారం లంబాడి కులా ఉద్యోగ , ఉపాధ్యాయ , రాజకీయ , వ్యాపార వర్గాలకు చెందిన వేలాడి కుటుంబాలు ఏకమై కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా సాంప్రదాయ , సాంస్కృతిక పద్ధతి లో ఘనంగా జరుపుకున్నారు . మర్చిపోతున్న లంబాడీల వేసా, భాష , సంప్రదాయలను ఈతరం పిల్లలకు అర్థమయ్యేలా కట్టుబాట్లను నేర్పించి ఉన్నత చదువులు చదివించి దేశానికి సమాజానికి ఉపయోగపడేలా చూడాలి అన్నారు . రాజకీయ రంగంలో సైతం ఐక్యమత్యంగా ఉండి రాజాధికారం దిశగా అడుగులు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పోరిక రాములు నాయక్,కో కన్వీనర్ భూక్య మంగ్యా నాయక్,ట్రెజరర్ మంగిలాల్ జాదవ్,ప్రముఖులు మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి , హరిప్రియ నాయక్,ఖమ్మం మాజీ మేయర్ పాపాలాల్,టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్,కుల సంఘం నాయకులు రాజకుమార్ జాదవ్,బిక్షపతి రాథోడ్,బాల్ సింగ్,జి రమేష్,కిషన్ నాయక్,దశరథి నాయక్,చక్రవర్తి,హదిరామ్ , పాపాలాల్,రామారావు,బన్సీ లాల్,సీతారాం,దేవా సింగ్,నాగు , దాసు,గౌతమి,జ్యోతి,ఇందిరా తదితరులు పాల్గొన్నారు .



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999